

దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్, మే 16: ప్రతిష్ఠాత్మక కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్రస్థాయి అవార్డు కోసం అర్హతగల చేనేత కార్మికుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జౌళిశాఖ సహాయ సంచాలకుడు చరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ అవార్డు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. చేనేతరంగంలో విశిష్ట ప్రతిభ, నైపుణ్యం కనబర్చిన, విశిష్టసేవలు అందించిన చేనేత కళాకారులకు ఈఅవార్డు ప్రదానం చేస్తామన్నారు. ఈనెల 20లోగా దరఖాస్తు చేసుకో వాలన్నారు.

కాంగ్రెస్.. రైతు వ్యతిరేక ప్రభుత్వం

● ఎమ్మెల్యే కోవ లక్ష్మి



జిల్లా కేంద్రంలో రాస్తారోకో చేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు

ఆసిఫాబాద్ రూరల్, మే 16: కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆరోపించారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్‌చౌక్ వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఒకటి కూడా నెరవేర్చలేదన్నారు. రైతు బంధు రూ.15వేలు ఇస్తామని చెప్పి గతంలో ఇచ్చిన రూ.10 వేలు కూడా పూర్తిస్థాయిలో రైతులకు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. గతంలో వందరోజుల్లో రుణమాఫీ చేస్తామని ప్రకటించారని ఇప్పుడు మళ్లీ ఆగస్టు 15అంటున్నారన్నారు. వానాకాలం సీజన్ ప్రారంభం అవుతుందని ఇంకా దీనిపై ఆలస్యం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రస్తుతం పండించిన యాసంగి దొడ్డు వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు వారిపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. గంటపాటు జిల్లా కేంద్రంలో రాస్తారోకో చేపట్టడంతో ట్రాఫిక్ జాం అయింది. కార్యక్రమంలో నాయకులు రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్, మాజీసర్పంచ్‌లు భీమేష్, శ్రీనివాస్, కిష్టయ్య, సుప్రజ, నిసార్, కుమార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ క్రీడా కోచింగ్ క్యాంపు ప్రారంభం



కోచింగ్ క్యాంపును ప్రారంభిస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ రమాదేవి

ఆసిఫాబాద్‌రూరల్, మే 16: గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈనెల 16నుంచి 31వరకు నిర్వహిస్తున్న సమ్మర్ స్పోర్ట్స్ క్యాంపును ఆసిఫాబాద్‌లోని గిరిజన క్రీడాపాఠశాలలో ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ రమాదేవి గురువారం ప్రారంభించారు. 2023-24సంవత్సరంలో కుమరంభీం, ఆసిఫాబాద్ జిల్లాలో ఆశ్రమ పాఠశాలలో చదువుతూ క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన 60 మంది బాలురను, 60మంది బాలికలను ఇప్పటికే ఎంపిక చేశామని గిరిజన క్రీడల అధికారి బండ మీనారెడ్డి తెలిపారు. ఈ వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏటీడీవో క్షేత్రయ్య, పురుషోత్తం, ఏసీఎంవో ఉద్దవ్, జీసీడీవో శకుంతల, ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, హెచ్‌డబ్ల్యూవో విజయశాంతి, పీడీ కృష్ణమూర్తి, పీఈటీలు లక్ష్మణ్, శ్రీనివాస్, సుభాష్, సుమలత, కోచ్‌లు విద్యాసాగర్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీటీసీ 'అరిగెల' జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు

ఆసిఫాబాద్ రూరల్, మే 16: స్థానిక జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు జన్మదిన వేడుకలను గురువారం ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఎంపీపీ మల్లికార్జున్ ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ పెంటయ్య, విజయ్‌కు మార్, విశాల్, ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి: మండలంలోని బాబాపూర్‌లో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు జన్మదినాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకుల శంకర్, విఘ్నేష్, శివకుమార్, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

24న ఎంపీపీ ఎన్నిక సమావేశం

సిర్పూర్(టి), మే 16: ఈనెల 24న సిర్పూర్(టి) ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షుడి ఎన్నిక ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు గురువారం కాగజ్‌నగర్ ఆర్డీవో ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. కాగజ్‌నగర్ ఆర్డీవో సమక్షంలో ఎన్నిక నిర్వహిస్తామన్నారు.

సాగుకు సన్నద్ధం



చేన్లలో శుభ్రం చేస్తున్న రైతులు

రైతులు సాగుకు సన్నద్ధం అవుతున్నారు. ప్రస్తుత వేసవికాలంలో ఖాళీగా ఉన్న పంట భూములను సారవంతం చేసేందుకు రైతులు దృష్టిసారించారు. రైతులు తమచేన్లల్లో పొలాల్లో ఎరువులు వేసి సారవంతానికి చర్యలు చేపడుతున్నారు..

\- చింతలమానేపల్లి

- పంట చేన్లను దుక్కిదున్ని చదును చేస్తున్న రైతులు
- చేన్లు, పొలాల్లో ఎరువులు పోసుకొని సిద్ధం
- జిల్లాలో 4.5లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు
- అందుబాటులో అవసరమైన ఎరువులు, విత్తనాలు ఉండేలా అధికారుల చర్యలు

జిల్లాలో వానాకాలం సీజన్ సాగు ప్రణాళికను సంబంధితశాఖ అధికారులు అంచనా వేసి ప్రణాళిక ఖరారు చేశారు. వచ్చే జూన్ మాసం రెండో వారం నుంచి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ నెలలో రోహిణి కార్తె ప్రవేశిస్తుండటంతో రైతులు తమ చేన్లను, పొలాలను కలియ దున్నుకోవడం, చేన్లలో ఉన్న పాత పంట మొదళ్లు తీయడం, శుభ్రం చేయడం వంటి పనుల్లో బిజీగా మారారు. ఈ వానాకాలంలో సాధారం కంటే మించి పంటలు సాగయ్యే అవకాశం ఉండటంతో అధికారులు రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు అధికారులు పంటల సాగుపై జిల్లాలోని మండలాలు, గ్రామాల వారీగా జాబితాలను రూపొందిస్తున్నారు.



పశువుల ఎరువు చల్లి దుక్కి దున్ని సిద్ధంగా ఉంచిన చేను

జిల్లాలో పంటల సాగు, అవసరమయ్యే ఎరువులు, విత్తనాలు..

జిల్లాలో 4.5లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యే అవకాశం ఉన్నది. అగ్రస్థానంలో పత్తిపంట సాగు చేస్తుండగా అది 3.4లక్షల ఎకరాల్లో సాగయ్యే అవకాశం ఉన్నది. సుమారుగా 7లక్షల విత్తన ప్యాకెట్లు అవసరమవుతాయి. వరి పంట 59వేల ఎకరాల్లో సాగుచేసే అవకాశం ఉండగా 15వేల క్వింటాళ్ల విత్తనాలు, కందులు 38,239 ఎకరాల్లో 12,00 క్వింటాళ్ల విత్తనాలు, సోయాబీన్ 6,089 ఎకరాల్లో 18,26 క్వింటాళ్లు, మిరప 3,178 ఎకరాల్లో 3 కింటాళ్లు, పెసర్లు 1,700 ఎకరాలు 136 క్వింటాళ్లు, మినుములు 163ఎకరాల్లో 13 క్వింటాళ్లు, జొన్నలు 680ఎకరాల్లో 27క్వింటాళ్లు, వేరుశనగ 170ఎకరాల్లో 106క్వింటాళ్లు, ఆముదం 10 ఎకరాల్లో 0.2క్వింటాళ్ల విత్తనాలతోపాటు, యూరియా 45,060 మెట్రి క్ టన్నులు, డీఏపీ 11,265టన్నులు, పొటాష్ 4053మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ 2,538మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్‌పీ 3000మెట్రిక్ టన్నులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు.

పత్తి పంట సాగే జిల్లాలో అధికం..

జిల్లాలోని 15మండలాల పరిధిలో రైతులు పత్తి పంటనే ఎక్కువగా సాగు చేస్తున్నారు. జిల్లాలో అరకొర నీటి వసతి ఉండడం, ప్రాజెక్టులు పూర్తి కాకపో వడం, ఉన్న ప్రాజెక్టుల కాలువల రిపేర్లు చేయకపోవడం రైతులు పత్తి సాగువైపే మొగ్గు చూపుతున్నారు. చాలా మండలాల్లో ఎత్తి పోతల పథకం ద్వారా సాగు నీరందిస్తామని ప్రభుత్వాలు చెప్పి నా అవి దాదాపుగా ఎక్కడా పని చేయకపోవడంతో వర్షాధార పంటల పైనే రైతులు ఆధారపడుతున్నారు. అధికంగా పత్తి పంట సాగు చేసే అవకాశం ఉండటంతో అధికారులు సైతం రైతులకు అవసరమయ్యే విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నారు.

ఎరువులు, విత్తనాలు తీసుకునేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి..: రామకృష్ణ, ఏవో

వానాకాలం సీజన్లో రైతులు విత్తనాలు, ఎరువు లు తీసుకునేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రభుత్వ అనుమతి ఉన్న షాపుల్లో మాత్రమే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయా లి. అలాగే నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలి. వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు తీసుకుంటే మంచి దిగుబడులకు ఆస్కారం ఉంటుంది.చేన్లల్లో, పొలాల్లో సేంద్రియ ఎరువులు వాడటం వల్ల భూమి సారవంతం అవుతుంది. దీనిద్వారా కూడా అధిక దిగుబడులు పొందే అవకాశం ఉన్నది.

పనులను త్వరగా పూర్తి చేయాలి

● కలెక్టర్ వెంకటేష్ దోత్రే



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, మే 16: వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభంలోగా అమ్మఆదర్శ పాఠశాలలకమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి, మరమ్మతు పనులను పూర్తి చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) దీపక్ తివారి, డీఈవో అశోక్‌తో కలిసి విద్యాశాఖ అధికారులు, మండలనోడల్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో పాఠశాలల అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని 685ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులను 2024-25 విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యేలోగా పూర్తిచేయాలన్నారు. ప్రతి పాఠశాలలో తాగునీరు, మూత్రశాలలు, సౌచాలయాలు, విద్యుత్ సంబంధిత పనులు, నియంత్రిక బోర్డులు, ఫ్యాన్లు తదితర పనులను పూర్తిచేయాలని తెలిపారు. బోర్‌వెల్స్ మరమ్మతులు, ట్యాంకుల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. బాలికల కొరకు ప్రత్యేక మూత్రశాలల నిర్మించాలని తెలిపారు. చిన్న,పెద్ద మరమ్మతు పనులపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యేలోగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించాల న్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, విద్యాశాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ అందజేత



పాఠశాలకు ప్రింటర్ అందజేస్తున్న పూర్వ విద్యార్థి ప్రణయ్

ఆసిఫాబాద్ రూరల్, మే 16: స్థానిక సరస్వతీ శిశుమందిర్‌లో చదివిన పూర్వవిద్యార్థి నాగుల ప్రణయ్ పాఠశాలకు మల్టీయూజర్ ప్రింటర్‌ను గురువారం విద్యాపీఠం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి అనిత, బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ చేతులమీదుగా ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వర్ రావుకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ పాఠశాలలో చదివి వెళ్లిన విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకున్న తరువాత కూడా పాఠశాలను గుర్తుంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో విద్యార్థి తండ్రి నాగుల శ్రీనివాస్, పాఠశాల కార్యదర్శి వేణు గోపాల్, మధుకర్, సంతోష్, శ్రీనివాస్, ఆచార్యులు వారద, దీపక్‌కుమార్ తదితరులు ఉన్నారు.

జూన్ 8న జాతీయ లోక్‌అదాలత్

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్

ఆసిఫాబాద్, మే 16: రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించేందుకు జూన్8న జిల్లాలో జాతీయలోక్‌అదాలత్ నిర్వహిస్తామని జిల్లా ప్రధానన్యాయమూర్తి ఎంవీ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లాకోర్టు భవన సముదాయంలో జూన్8న లోక్‌అదాలత్ నిర్వహిస్తామని, ఈ లోక్‌అదాలత్‌లో క్రిమినల్, సివిల్, ప్రిలిటిగేషన్, బ్యాంకింగ్, విద్యుత్, భూసమస్యలు, వివాహం, కుటుంబసమస్యలు, మోటారు వాహనాల ప్రమాదాల కేసులు, చిట్‌ఫండ్, చెక్ బౌన్స్ ఇతర అన్నిరకాల కేసులను ఇరువర్గాల మధ్య రాజీమార్గంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జాతీయలోక్ అదాలత్‌లో మొదటి బెంచ్‌లో జిల్లాప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ ఎంవీ రమేష్, 2వ బెంచ్‌లో సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె యువరాజు, 3వబెంచ్‌లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జెఅనంతలక్ష్మి న్యాయాధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈనెల 17న జిల్లా కేంద్రంలోని కోర్టుభవన సముదాయంలో పోలీసు ఉన్నతాధికారులతో సన్నాహ సమావేశం నిర్వహిస్తామన్నారు.

రేపు జడ్పీ సర్వసభ్య సమావేశం

ఆసిఫాబాద్, మే 16: జడ్పీ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల18న సమీకృత జిల్లాకలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు సీఈవో అనీల్‌కుమార్ ఒకప్రకటనలో తెలిపారు. అన్నిశాఖల అధికారులు తమనివేదికలతో హాజరు కావాలన్నారు.

డెంగ్యూ జ్వరాలతో అప్రమత్తంగా ఉండాలి



వాంకిడిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

వాంకిడి, మే 16: డెంగ్యూ జ్వరాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారిణి ఉత్తరేణి సూచించారు. గురువారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా వైద్యసిబ్బంది తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఏడీస్ ఈజిప్ట్ అనే దోమ కుట్టడం ద్వారా వస్తుందన్నారు. ఇది కుట్టినప్పుడు జ్వరం, తలనొప్పి, కీళ్ల నొప్పులు, ఆకలి మందగించడం, వికారం, వాంతులు వచ్చినట్లుగా అనిపించడం, వాంతి చేసుకోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. జూన్‌లో వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఇంటివద్ద డబ్బాలలో, పాతటైర్లలో, పూలకుండీలలో, కవర్లలో, మురికి కుంటలలో నీరు నిలువకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో రవిదాస్, పీహెచ్ ఎన్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

బెజ్జూరు: మండలకేంద్రంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అవినాష్ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవంపై మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి డెంగ్యూపై ప్రజలకు అవగాహన కల్పించారు. జాగ్రత్తలు పాటించినట్ల యితే డెంగ్యూ బారిన పడకుండా ఉంటామన్నారు. గ్రామాల్లో ఇంటి పరిసరాల్లో మురికినీరు నిలువలేకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు శుభ్రపరిచినట్లయితే దోమలు వ్యాప్తిలేకుండా ఉంటుం దన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటినుంచే ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ కమల, ఎల్‌టీ దిలీప్, స్టాఫ్ నర్సు కృప, విజయ, ఫార్మసిస్టు అయేషా, ఏఎన్ఎంలు సుస్మిత, మేఘన, మంజుల, సునీత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

దహెగాం: మండలకేంద్రంలో పీహెచ్‌సీలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం పురస్కరించుకుని గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు డెంగ్యూ వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. దోమలు వ్యాప్తి చెందకుండా చ్యలు చేపట్టాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, పగటిపూట దోమలు కుట్టడం వల్ల డెంగ్యూవ్యాధి వస్తుందన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి స్పందన, సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



బెజ్జూరులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



దహెగాంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



సింగరేణి మట్టి అక్రమ తరలింపు

● వాహనాలను సీజ్ చేసిన అధికారులు



పోలీసులు స్వాధీనం చేసుకున్న జేసీబీ, ట్రాక్టర్‌లు

జైపూర్, మే16: శ్రీరాంపూర్‌ఏరియాలోని ఇందారంఓపెన్‌కాస్టు డంపింగ్ యార్డు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా సింగరేణి మట్టిని తరలిస్తున్న వాహనాలను బుధవారం రాత్రి పట్టుకున్నట్లు జైపూర్ రెండవ ఎస్ఐ నాగరాజు తెలిపారు. స్థానికుల సమాచారంతో ఓసీపీ డంపింగ్‌యార్డు వద్దకు వెళ్లగా ఒక జేసీబీతో మట్టిని ట్రాక్టర్లలో నింపుతున్నారని తెలిపారు. ఒక జేసీబీ, రెండుట్రాక్టర్లను స్వాధీనంచేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

ఏఐటీయూసీ గెలిచినా పరిష్కారం కాని సమస్యలు



కార్మికులతో మాట్లాడుతున్న రాజారెడ్డి

శ్రీరాంపూర్, మే 16: గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ గెలిచినా కార్మికుల సమస్యలు ఇంకా పరిష్కారం కావడం లేదని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి ఆరోపించారు. ఆర్కే7 గనిపై గురువారం యూనియన్ ఆధ్వర్యంలో గేట్‌మీటింగ్ నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పట్టుబట్టి, కోర్టు మెట్లెక్కి మరీ ఎన్నికలు ఏర్పాటు చేయించిన ఏఐటీయూసీ గెలిచిన తరువాత ఏమీ చేయడం లేదని దుయ్యబట్టారు. కేవలం గుర్తింపు సంఘంగా తమకు నాలుగేళ్ల కాలపరిమితి కావాలని ఆందోళనలు చేపడుతూ, కార్మికుల గురించి యాజమాన్యంపై పోరాడడం లేదన్నారు. రెండేళ్ల కాలపరిమితికి పత్రంపొంది కార్మికులసమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీకి హితవు పలికారు. అనంతరం పలు సమస్యలను కార్మికులు రాజారెడ్డికి చెప్పగా, మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూబ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ, పిట్ కార్యదర్శి శ్రీధర్, నాయకులు సమ్మయ్య, ప్రవీణ్, నరేష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

క్వారీలో వెళ్లడానికి వాహన సౌకర్యం కల్పించాలి

జైపూర్, మే 16: ఇందారం ఓసీపీలో పనిచేస్తున్న కార్మికులకు క్వారీలోకి వెళ్లడానికి వాహన సౌకర్యం కల్పించాలని ఐఎన్‌టీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ వైస్‌ప్రెసిడెంట్ జెట్టి శంకర్‌రావు పేర్కొన్నారు. గురువారం ఐకే1ఏ, ఐకే ఓసీపీలను ఆయన సందర్శించి కార్మికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ క్యాంటీన్‌లో కార్మికులకు కనీససౌకర్యాలు కల్పించాలని, వాష్‌రూమ్‌లు, లాకర్‌సౌకర్యం ఏర్పాటు చేయాలని గనిమేనేజర్‌కు విన్నవించారు. గని మేనేజర్ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్యాం, శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే.. అంతే!



ప్రమాదకరంగా మారిన సావర్‌ఖేడ రోడ్డు

కెరమెరి, మే 16: మండలంలోని సావర్‌ఖేడ గ్రామం నుంచి పోతరాజు ఆలయం వరకు వెళ్లే రోడ్డు గత సంవత్సరం కురిసిన భారీవర్షాలకు రోడ్డు ఒకవైపు కోతకు గురైంది. ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని ఆదివాసీలు కోరుతున్నారు. ఈ రోడ్డు గుండా దనోర, సావర్‌ఖేడతో పాటు పోతరాజు ఆలయానికి ప్రతినిత్యం ప్రజలు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, జీపుల ద్వారా ప్రయాణాలు సాగిస్తుంటారు.

సన్నవరికే బోనస్ ఇస్తామనడం మోసం

• బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం • రోడ్డుపై దొడ్డు వరిని పోసి నిరసన

ఆదిలాబాద్ అర్బన్, మే16: ఎన్నికల మెనిఫెస్టో లో వరికి రూ.500 ఇస్తామని హామీఇచ్చి ఇప్పుడు సన్నం వరికే బోనస్ ప్రకటించడం రైతులను మో సం చేయడమేనని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగురామన్న అన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ని రసన కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా వచ్చి బాబూ జగ్జీవ న్‌రాం చౌరస్తాలో ఆందోళన నిర్వహించారు. దొడ్డు వరినిరోడ్డుపై వేసి బోనస్ చెల్లించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షు డు జోగురామన్న మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు వరికి రూ.500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు మాట మార్చి కొనుగోళ్ల సమయంలో కేవలం సన్న వరికే బోనస్‌ను ఇవ్వడం మోసం చేయడమేనని విమర్శి ంచారు. రాష్ట్రంలో కేవలం 10శాతం సన్నం వరి పండిస్తున్నారని, మిగితా 90శాతం దొడ్డు వరిని పండిస్తున్నారని తెలిపారు. వరిలో ఎన్నిరకాలు పండిస్తున్నారో అందరికీ బోనస్ చెల్లించాలన్నారు. అలాగేవర్షాకాల పంటలకోసం విత్తనాలు, ఎరువులు అన్ని సిద్ధంగా ఉంచాలన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా కింద రూ.15వేలను ఏకకాలంలో రైతులతోపాటు కౌలు రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. రైతులు సుభిక్షంగా ఉండాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీసీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేప ట్టారన్నారు. రైతులను మోసం చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అన్ని రకాల వడ్లకు రూ. 500 బోనస్ ఇవ్వాలని, అప్పటివరకు రైతులకు అండగా బీఆర్ ఎస్ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్‌జనార్ధన్, ఎంపీఅభ్యర్థి ఆత్రం సక్కు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్, ఆదిలాబాద్ ఎం పీపీ గంద్రత్‌రమేష్, నాయకులు రాము, సలీంపాషా, సాజిదొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



రోడ్డుపై దొడ్డువరిని పోసి నిరసన తెలుపుతున్న నాయకులు, రైతులు

బోనస్ చెల్లించి పూర్తి పంటను కొనాలి

బోథ్: అసెంబ్లీ ఎన్ని కల సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన హామీని నెరవే ర్చాలని, రైతుభరోసా కింద రూ.15వేలతోపాటు పండిం చిన పంట క్వింటాకు రూ.500 బోనస్‌గా చెల్లించా లని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక శాసనసభ్యులు జాదవ్ అనిల్ ఆదేశాల మేరకు గురువారం స్థానిక తహసీల్దార్ సుభాష్ చంద్రకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భం గా పార్టీ మండల కన్వీనర్ మాట్లాడుతూ చేతకా ని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి 100రోజులు దాటినా ఇచ్చిన హామీల ను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. కార్యక్రమ ం రైతు సంఘం మండల అధ్యక్షులు బొడ్డు శ్రీని వాస్, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, సర్ప ంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అల్లగొండ ప్రశాంత్, ఉపాధ్యక్షుడు స త్యనారాయణ, ఆత్మమాజీ చైర్మన్ సుభాష్, డాక్టర్ స్వామి, మాజీ సర్పంచ్ సురేష్, ఉప సర్పంచ్ రమేష్, బి.లింగారెడ్డి, వెంకటరమణ పాల్గొన్నారు.

మూగజీవాల దాహార్తి తీరేలా...



మూగజీవాల కోసం ఏర్పాటు చేసిన నీటి గుంత

శ్రీరాంపూర్, మే 16 : శ్రీరాంపూర్ ఏరి యాలోని ఆర్‌కె 5 గని సమీపంలో బలరాం వనం ఏర్పాటు చేశారు. ఇందులో మొక్కలు పెంచి ఆహ్లాదం పంచడం ముఖ్య ఉద్దేశం. ఇందుకు అనుగుణంగా మొక్కలు నాటారు. ఊయలలు, చలువ కోసం టవర్, ఇతర ఏర్పాట్లు చేశారు. అయితే ఎండలు బాగా ముదరడంతో దాహంతో మూగజీవాలు ఇబ్బంది పడుతున్నాయి. గని యాజమాన్యం మూగ జీవాల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసింది. రాళ్లు, సిమెంటుతో పెద్ద గుంత ఏర్పాటు చేసి అందులో రోజు నీరు నింపు తోంది. సమీపంలోనే అడవి ఉండడంతో నిత్యం వచ్చే కుందేళ్లు, పిచ్చుకలు, ఇతర జీవాలు నీటిని తాగుతున్నాయని నిర్వాహ కులు తెలిపారు.



వనంలో ఏర్పాటు చేసిన ఊయలలు

ముళ్ల పొదలు తొలగించరూ



రోడ్డుకు ఇరువైపుల పెరిగిన ముళ్ళ చెట్లు

దండేపల్లి, మే 16: దండేపల్లి మండలం మ్యాదరిపేట నుంచి గూడెం వరకు పలు మూల మలుపుల వద్ద రోడ్డుకు ఇరువైపుల చెట్టు పెరిగి రోడ్డుపైకి వస్తున్నాయి. ద్వారక నుంచి కొండాపూర్ గ్రామాల మధ్య ఇరువైపుల చెట్లతో నిండిపోయాయి. వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి రోడ్లకు ఇరువైపుల పెరిగిన చెట్లను తొలగించాలని ప్రయాణికులు, గ్రామస్థులు కోరుతున్నారు.

నిరుపయోగంగా చేతి పంపు

మందమర్రిరూరల్, మే 16: సారంగపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న చేతి పంపు చెడిపోయింది. కొన్ని నెలలుగా చేతి పంపు పనిచే యకపోవడంతో కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులు, స్థాని కులు నీటి కోసం ఇబ్బందులు పడు తున్నారు. ఎండలతో నీరు లభించక ప్రజలు ఇబ్బందులు పడు తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చేతి పంపునకు మర మ్మతు చేయించాలని పలువురు కోరు తున్నారు.



సారంగపల్లిలో మరమ్మతుకు నోచుకోని చేతి పంపు



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

డెంగ్యూ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలి

● కలెక్టర్ రాజార్షిషా

ఆదిలాబాద్ అర్బన్, మే 16: జిల్లాలో డెంగ్యూ నివారణకు క్షేత్రస్థాయిలో పూర్తి చర్యలు తీసుకోవాలని, గత మూడేళ్లుగా వైద్య ఆరోగ్యశాఖ చేస్తున్న కృషి అభినందనీయమని కలెక్టర్ రాజార్షిషా అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్స వాన్ని నిర్వహించారు. ముందుగా జిల్లావైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్‌రాథోడ్ జిల్లాలో 2022 నుంచి ఇప్పటివరకు నమోదైనా కేసుల వివరాలను తెలియజేశారు. పవర్ పాయింట్ ద్వారా డెంగ్యూ ప్రబలుతున్న తీరు, నివారణ చర్యల గురించి వివరించారు. అనంతరం డెంగ్యూతో పాటు వ్యాధుల నివా రణకు కృషిచేస్తున్న సిబ్బందిని సత్కరించి సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజార్షిషా మాట్లాడుతూ డెంగ్యూ నివారణకు ప్రతీ పీహెచ్‌సీ, సబ్ సెంటర్లలో అవగాహన కార్యక్రమాలపై సమావేశాలు నిర్వ హించాలన్నారు. మూడేళ్లుగా జిల్లాలోకేసుల నమోదుశాతం తగ్గుతుందని, మర ణాలు ఏమీ జరుగలేదన్నారు. ఇంటి పరిశుభ్రత యజమాని బాధ్యత అయితే బయట పరిశుభ్రత అర్బన్ ప్రాంతంలో మున్సిపల్ మున్సిపల్, గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా నీరునిల్వ ఉండకూండా చూడాలని, కొబ్బరి బొండ లు, టైర్లలో నీరు నిల్వలేకుండా నిత్యం పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమం లో శిక్షణ కలెక్టర్ ప్రజ్ఞాన్ మల్వీ, జిల్లా మలేరియా అధికారి శ్రీధర్, మున్సి పల్ కమిషనర్, మెడికల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

● డెంగ్యూ ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

ఇంద్రవెల్లి: డెంగ్యూ వ్యాధిప్రభలకుండా ప్రజలు జాగ్రత్తలను పాటించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ శ్రీకాంత్ సూచించారు. మండల కేంద్రంలో జాతీయ డెంగ్యూనివారణదినోత్సవం సందర్భంగా గురువారం వ్యాధినివారణపై ర్యాలీ నిర్వహిం చారు. ఏడిస్ దోమకాటుతో డెంగ్యూ వస్తుందని, దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సం దీప్, హెల్త్ సూపర్ వైజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ఇచ్చోడ, మే 16: ఇచ్చోడ మండలప్రజాపరిషత్తు కార్యా లయంలో ఎంపీపీ నిమ్మల పీత్రంరెడ్డి ఆధ్వర్యంలో శుక్ర వారం ఉదయం 11గంటలకు మండల సాధారణ సర్వ సభ్య సమావేశం ఉంటుందని ఎంపీడీవో లక్ష్మణ్ గురు వారం ఒకప్రకటనలో తెలిపారు. గ్రామ, మండలస్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీ టీసీలు సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

అకాల వర్షాలతో నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవాలి

బోథ్, మే16: అకాలవర్షాల వల్ల బోథ్‌మార్కెట్ యార్డు లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంటి నిబంధన లేకుండా కొనుగోలు చేసి ఆదుకోవాలని అధ్యాపక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాదవ్ బలిరాం పేర్కొన్నారు. మార్కెట్‌యార్డును సందర్శించిన ఆయనరైతులతో మాట్లా డారు. రైతులతరపున మార్కెటింగ్ అధికారులతో మాట్లా డతామన్నారు. రైతులను ఆదుకోవాలని మార్కెట్‌కమిటీ చైర్మన్ గంగారెడ్డికి విన్నవించారు. కొనుగోలు చేపట్టేందుకు తోడ్పాటు నందించాలని చైర్మన్‌కు విన్నవించారు.

కంది శ్రీనివాస్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని వన్‌టౌన్‌లో ఫిర్యాదు

ఆదిలాబాద్‌అర్బన్, మే 16: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ వద్ద గంద్రత్ సుజాత, అల్లూరిసంజీవ్‌రెడ్డి డబ్బులు తీసు కున్నారని అసత్యఆరోపణలు చేసిన కంది శ్రీనివాస్ రెడ్డిపై చట్టరీత్య చేసుకోవాలని వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో నాయకులు ఫిర్యాదుచేశారు. ఈసందర్భంగాసీఐ సత్యనా రాయణకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఫిర్యాదును అందించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ ఎన్నికల సమయంలో బీజేపీనుంచి గంద్రత్ సుజాత డబ్బులు తీసుకున్నారని ఆరోపించారని తంతోలి మాజీ ఉపస ర్పంచ్ రాజేశ్వర్ అన్నారు. వ్యాఖ్యలుకాదు వాటిని నిరూపించాలని డిమాం డ్‌చేశారు. మహిళలను అవమానపరిచేలా వ్యాఖ్యలుచేసిన కంది శ్రీనివాస్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తంతోలి మాజీ ఉపసర్పంచ్ రాజేశ్వర్, నాయకులు లక్ష్మారెడ్డి, వా సీమ్, దండుమధుకర్, ఇమ్రాన్, తుడుంవినోద్, రాసాం కిష్టు, మునీర్, నహీద్ తదితరులున్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



స్వాధీనం చేసుకున్న నాటు సారాతో ఎక్సైజ్ సీఐ, సిబ్బంది

జన్నారం, మే 16 : కిష్టాపూర్, కమాన్‌పల్లి, కవ్వాల్, బంగారుతండ గ్రామాల్లోని గుడుంబా స్థావరాలపై గురువారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. కమాన్‌పల్లి గ్రామంలో అజ్మీర అమృతబాయి వద్ద, కవ్వాల్‌లో పబ్బతి బుచ్చయ్య వద్ద 5 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు లక్షెట్టిపేట ఎక్సైజ్ సీఐ నర్సింహులు తెలిపారు. నాటు సారా, గుడుంబా తయారు చేసినా, విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్‌ఫోర్స్ సీఐ గంగారెడ్డి, సిబ్బంది సమ్మయ్య, సాగర్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

బెల్లంపల్లి, మే 16 : హజ్ యాత్రకు వెళ్తున్న సయ్యద్ అజీజ్, రహీం, అబ్దుల్ రౌఫ్‌లను గురువారం పట్టణ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. హజ్ యాత్రను సంపూర్ణ ఆయురారోగ్యాలతో జరుపుకోవాలని సూచించారు. కౌన్సిలర్ షేక్ అస్మాయూసుఫ్, ఎండీ నిజాముద్దీన్, ఖాజామియా, ఎండీ మునీర్, సలీం, ఆసిఫ్, షకీల్, ఇబ్రహీం, షేక్ యూసుఫ్, సమీ, నసీర్ తదితరులు పాల్గొన్నారు

తాళ్ళపేటలో తెరుచుకోని గ్రంథాలయం



తాళ్ళపేటలో తెరుచుకోని గ్రంథాలయం

దండేపల్లి, మే 16: తాళ్ళపేట ప్రధాన రహదారి పక్క గల జీసీసీ భవనంలో జూన్‌లో అధికారులు గ్రంథాలయాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహణను ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో గ్రంథాలయం మూసే ఉంటుంది. జీసీసీ భవనం నిరుపయోగంగా ఉండటంతో అధికారులు భవనాన్ని వినియోగంలోకి తీసుకవచ్చేందుకు రూ.4.5 లక్షల డీఎంఎఫ్‌టీ నిధులు కేటాయించి భవనానికి మరమ్మ తులు చేపట్టారు. గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి జూన్ 20న అధికారులు ప్రారంభించారు. గ్రంథాలయాన్ని ప్రారంభించారే తప్ప వాటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో ప్రసుత్తం గ్రంథాలయం తెరుచుకోక నిరుయోగంగా మారింది. అధికారులు లక్షలు వెచ్చించి మరమ్మతులు చేపట్టి ఏర్పాటు చేసిన గ్రంథాలయ నిర్వహణకు ప్రత్యేక నిధులు కేటాయించి గ్రంథాలయాన్ని వినియోగంలోకి తీసుకవచ్చే విధంగా జిల్లా ఉన్నత శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యాసంవత్సరం ప్రారంభంలోగా పనులు పూర్తి చేయాలి

హాజీపూర్, మే 16: ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం కొత్తపల్లి, కొత్తగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, యుఆర్ఎస్ పాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతో నాణ్యమైన విద్యను బోధిస్తోందన్నారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎంఈవో పోచయ్య, సమన్వయకర్త సత్యనారాయణ మూర్తి, ఇంజనీర్ రాజేశ్వర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదిని పరిశీలిస్తున్న కలెక్టర్, కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్: ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మోతిలాల్‌తో కలిసి ఆర్డీవో రాములు, డీఆర్‌డీవో కిషన్, జిల్లా పౌరసరపరాల అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 136, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 89, మెప్మా ఆధ్వర్యంలో 10, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 51 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు 12,722 మంది రైతుల వద్ద నుంచి 84,544 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 186 కోట్ల 25 లక్షల రూపాయలను జమ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 5,096 మంది రైతులకు ఖాతాల్లో 73కోట్ల2 లక్షల రూపాయలను జమ చేశామన్నారు.

ఇప్పటి వరకు 7554 మంది రైతుల వివరాలు ట్యాబ్‌లలో నమో దు చేశామని, మిగితా వారి వివరాలను త్వరగా పూర్తి చేసి నగదు జమ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైసుమిల్లుకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా రైసుమిల్లుల యజమానుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి లారీల ద్వారా తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకుని వాహనాలను తిరిగి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ట్యాబ్ ఎంట్రీ, సీఎంఆర్ ప్రక్రియ నిర్వహణ వివరాలతో రోజు నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వ్యక్తిగత ఆరోపణలు చేస్తే సహించేది లేదు



మాట్లాడుతున్న నేతకాని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి ప్రేమ్‌సాగర్

మందమర్రిటౌన్, మే 16 : బీఆర్ఎస్ నాయకుడు గుణ తనపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నాడని నేతకాని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి ప్రేమ్‌సాగర్, జుమ్మిడి విశ్వనాథ్‌లు పేర్కొన్నారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో వారు మాట్లాడుతూ తమకు 146/57 సర్వే నెంబరులో భూమి ఉందని, మాకు సంబంధం లేని సర్వే నెంబరు 146/63లో తాము అక్రమ నిర్మాణాలు చేపడుతున్నామని ప్రెస్ మీట్‌లు పెట్టి బీఆర్ఎస్ నాయకుడు ఆరోపణలు చేశాడన్నారు. భూమికి తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఆ భూమి దుర్గమ్మ అనే మహిళకు సంబంధించిందని, సర్వే నెంబరులో ఏ భూమి ఉందో నిర్ధారణ చేసుకోవాలని, ఆ తర్వాత ఆరోపణలు చేయాలన్నారు. మందమర్రిలో 1/70 యాక్ట్ ఉండగా అక్రమ నిర్మాణాలు కడుతున్నామని ఆరోపణలు చేశారన్నారు. ఇప్పటి వరకు బహుళ అంతస్తుల నిర్మాణాలు, ఫంక్షన్ హాళ్ల నిర్మాణాలు జరిగాయని, వాటిని కూల్చివేయిస్తాడా అని ప్రశ్నించారు. సదరు నాయకుడు వాస్తవాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. లేనిపోని ఆరోపణలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అగిడి బాలకృష్ణ, జుమ్మిడి శంకర్, రంజిత ,రాము, కమల, పోశం, నారాయణ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి



కుట్టు మిషన్ కేంద్రంలో లబ్ధిదారులతో అదనపు కలెక్టర్ రాహుల్

లక్షెట్టిపేటరూరల్, మే 16 : మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రాహుల్ అధికారులను ఆదేశించారు. గురువారం జెండ వెంకటాపూర్, కొత్తపల్లి, లక్ష్మీపూర్ గ్రామాల్లోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను పరిశీలించారు. పాఠశాలలోని కుట్టు మిషన్ కేంద్రంలో లబ్ధిదారులతో మాట్లాడారు. నెలాఖరులోగా పనులను పూర్తి చేయాలని, పనులను నాణ్యత చేపట్టాలని సూచించారు. మండల పంచాయతీ అధికారి వరప్రసాద్, ఏపీఎం లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి నరేందర్ ఉన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌కు సన్మానం

రామకృష్ణాపూర్, మే 16: రామకృష్ణాపూర్ పోలీస్‌స్టేషన్‌లో మూడేళ్ళుగా విధులు నిర్వహించి బదిలీపై ములుగు జిల్లాకు వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ గిరిబాబును గురువారం సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌వో రాజశేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో ఆరోగ్య సహాయకుడు మృతి

మంచిర్యాల కలెక్టరేట్, మే 16: జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో లైజనింగ్ అధికారిగా పనిచేస్తున్న అవధూత కమలాకర్(48) బుధవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. విధులు ముగించుకున్న ఆయన రాత్రి పడుకునేందుకు సిద్ధం కాగా గుండెనొప్పితో కుప్పకూలిపోగా కుటుంబీకులు స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

మాతాశిశు ఆసుపత్రి వద్ద కొనసాగుతున్న నిత్యాన్నదానం



కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్‌క్లబ్ సభ్యులు

ఏసీసీ, మే 16: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రి వద్ద నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం గురువారం నాటికి 200ల రోజుకు చేరుకొంది. ఈ సందర్భంగా ఎంసీహెచ్ ఆర్ఎంవో భీష్మ, ప్రొఫెసర్ వేదవ్యాస్, లయన్స్‌క్లబ్ మెంబర్ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. మధుసూ దన్‌రెడ్డి మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులు, వారి కుటుంబీకుల సహాయార్థం 2023 అక్టోబర్ 29 అన్నదాన కార్యక్రమం ప్రారంభించామన్నారు. రోజు దాదాపు 200ల మందికి అన్నదానం చేస్తున్నామన్నారు. కార్యక్రమాన్ని మరో 165 రోజులు కొనసాగిస్తామని, ఇప్పటి వరకు దాదాపు రూ.11 లక్షలు వెచ్చించినట్లు తెలిపారు. బాలాజీ, వెంకటేశ్వర్లు, సుగుణాకర్‌రెడ్డి, బాపు, శ్యాం సుందర్‌రావు, రామాంజనేయులు, వినయ్‌కుమార్, శ్రీనివాస్, హన్మంతరావు, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

క్రీడల్లో రాష్ట్రస్థాయిలో పట్టు సాధించాలి



క్రీడలను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ పుష్పలత

బెజ్జూరు, మే 16: గ్రామీణ ప్రాంత క్రీడాకారులు క్రీడలపై మక్కువ పెంచుకొని రాష్ట్రస్థాయిలో పట్టు సాధించాలని బెజ్జూరు జడ్పీటీసీ పుష్పలత అన్నారు. గురువారం మండలంలో ఎల్కపల్లి గ్రామంలో సాఫ్ట్‌బాల్ సమ్మర్ క్యాంపును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం కలుగుతుందన్నారు. సాఫ్ట్‌బాల్ సమ్మర్ క్యాంపులో పాల్గొన్న వారికి ఎంపీటీసీ పర్వీన్‌సుల్తానా దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, జావీద్‌అలీ, మహేష్, రామకృష్ణ, సురేష్, పీఈటీ చెంచు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నాలుగో రోజు బంద్ ప్రశాంతం

జైనూర్, మే 16: జైనూరులో కొనసాగుతున్న బంద్ గురువారం ప్రశాంతంగా జరిగింది. ఇరువర్గాల ఘర్షణ నేపథ్యంలో మండల కేంద్రంలో 144సెక్షన్ విధించడంతో ప్రజలు బయటికి రావడం లేదు. అదేవిధంగా గురువారం సంత రోజు కావడంతో ఉదయాన్నే సంతకు వచ్చిన ప్రజలు సరుకులు లభించకపోవడంతో వెనుదిరిగి పోయారు. నిత్యా వసర సరకులు, కూరగాయలు అందుబాటులో లేనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే జైనూరులో బంద్ ప్రభావం ఇకా ఎన్నిరోజులు ఉంటుందోనని వారు చర్చించుకుంటున్నారు.

జర్నలిస్టులపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

జైనూర్, మే 16: ఇటీవల మండల కేంద్రంలో ఇరు వర్గాలకు చెందిన ఘర్షణలో సీనియర్ జర్నలిస్టులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆదివాసీ జర్నలిస్ట్ యునియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు వారు బాధ్యులపై తక్షణమే కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతు ఎస్ఐ సందీప్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో పత్రిక విలేకర్లకు సేచ్ఛ లేకుండా పోయిందన్నారు. జర్నలిస్టులపై దాడిచేసి వారి సెల్‌ఫోన్లు ధ్వంసం చేయడం సమంజసం కాదన్నారు. అదేవిధంగా జర్నలిస్టులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా అధికారులు గట్టిచర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు కోరారు. ఈ సంద ర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదివాసీ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఎల్ రమేష్, ఉపాధ్యక్షుడు ఆత్రం రాము, కోశాధికారి జె వసంత్‌రావ్, సెక్రెటరీ అర్ నాందేవ్, ఎం సురేష్, జి దత్త, సభ్యులు గిరె సుదాం పాల్గొన్నారు.

ఫేషియల్ రికగ్నైజేషన్ పరిశీలించిన సింగరేణి అధికారులు



ఫేషియల్ రికగ్నైజేషన్ చేస్తున్న కార్మికుడు

మందమర్రి టౌన్, మే 16: సింగరేణి సంస్థలో ఫేషియల్ రికగ్నైజేషన్ అమలు చేసేందుకు సెంట్రల్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్ జార్ఖండ్‌లో కర్గాలీలోని సీసీఎల్ ఓపెన్ కాస్టులను సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు గురువారం పరిశీలించారు. అక్కడ జీఎంను కలిసి ఫేషియల్ రికగ్నైజేషన్‌కు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే మస్టర్ఇన్ సమయంలో ఏకేకే ఓసీపీని సందర్శించి అక్కడికార్మికులను కలిసి చర్చించారు. భవిష్యత్‌లో దీన్ని అమలు చేయాలనే ఆలోచనలతో సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులను అక్కడకు యాజామన్యం పంపించింది.

సిర్పూర్(టి)లో భారీ వర్షం

సిర్పూర్(టి), మే 16: మండల కేంద్రంలో గురువారం భారీవర్షం కురిసింది. దీంతో రోడ్లపై వరదనీరు నిలు వడంతో వాహనాదారులు ఇబ్బందులు పడ్డారు. మండలంలో తునికాకు సేకరణ ప్రారంభం కావడంతో వర్షం, ఈదురుగాలులతో కల్లాల్లో తునికాకు కట్టలు చెల్లాచెదురై తడిసి ముద్దయ్యాయి. కొన్నిచోట్ల రైతులు వరి ధాన్యంను కాపాడుకునేందుకు కవర్లు కప్పడానికి ఇబ్బందులు పడ్డారు.



సిర్పూర్(టి)లో కురుస్తున్న వర్షం

గాలిదుమారంతో తిప్పలు..

దహెగాం: మండలవ్యాప్తంగా గురువారం సాయంత్రం గాలిదుమారం లేచింది. దీంతో కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యంపై టార్పాలిన్‌లు కప్పడానికి రైతులు ఇబ్బందులు పడ్డారు. చిరుజల్లులు కురియగా ఆకాశం మేఘావృతమై ఉంది. అకాలవర్షాలతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు.



సిర్పూర్(టి) మండల కేంద్రంలో రోడ్డుపై గుంతల్లో నిలిచిన నీరు



దహెగాంలో ధాన్యంపై కవర్లు కప్పుతున్న రైతులు

దోమల పట్ల
ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఉట్నూర్, మే 16: పగలు కుట్టే డెంగ్యూ దోమల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎం హెచ్‌వో విజయ్‌కుమార్ అన్నారు. గురువారం మం డలంలోని తాండ్రలో షాంపూ ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన డెంగ్యూ దినోత్సవ ర్యాలీలో ఆయన ఆపల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రతపై జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. డెంగ్యూ దోమలు పగలు కుడతాయని, ఇది కుట్టినట్లయితే రక్తహీనతకు గుర వుతారన్నారు. కార్యక్రమంలో షాంపు పీహెచ్‌సీ డాక్టర్ రాథోడ్ సందీప్‌కుమార్, అసిస్టెంట్ మలేరి యా ఆఫీసర్ రాథోడ్‌గోకుల్, పంచాయతీ సెక్రెటరీ ప్రతాప్‌సింగ్, సూపర్‌వైజర్లు, తదితరులున్నారు.



తాండ్రలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలి

ఉట్నూర్, మే16: పదో తరగతి, ఎనిమిదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు గిరిజన పారిశ్రామిక శిక్షణసంస్థలో (ఐటీఐ)లో 2024 విద్యాసంవత్సరంలో చేరడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఐటీఐ ప్రిన్సిపాల్ రమేష్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్10 వరకు ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్ లో తమ సర్టిఫికెట్లను స్కానింగ్ చేసి ఐటీఐ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకోసం 9490202037లో సంప్రదించాలని ఈసందర్భంగా సూచించారు.

గుంతను తవ్వారు.. పూడ్చటం మరిచారు

కాగజ్‌నగర్, మే 16: కాగజ్‌నగర్ ఈద్గాకాలనీ వద్ద పైపులైన్ లీకేజీ కావటంతో నెల రోజుల క్రితం గుంతను తవ్వి పైపులైన్ మరమ్మతులు చేపట్టారు. కానీ పనులు పూర్తికాగానే గుంతను పూడ్చలేదు. దీంతో నిత్యం ఈ మార్గం గుండా వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు ఎక్కడ అదుపుతప్పి కింద పడతామోనని భయంభయంగా వాహనాలను నడుపుతు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతను పూడ్చాలని కాలనీవాసులు పేర్కొంటున్నారు.



ప్రమాదకరంగా ఉన్న గుంత

ఉపాధి పనిలో అర్హులందరూ పాల్గొనాలి



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో కృష్ణారావు

కెరమెరి, మే 16: ఉపాధిహామీ పనుల్లో అర్హులందరూ పాల్గొనాలని ఎంపీడీవో కృష్ణారావు అన్నారు. గురువారం ఆయన సుర్దాపూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వలసల నివారణకు ఉపాధి హామీని ఏర్పాటు చేసిందన్నారు. పనిప్రదేశంలో చలవ పందిర్లు, తాగునీరు, మెడికల్‌కిట్ ఏర్పాటును పరిశీలించారు. కూలీల వేతనం సైతం రోజుకు రూ.300లకు పెంచామన్నారు. జాబ్ కార్డులు కలిగిన ప్రతిఒక్కరు పనికి రావాలని పేర్కొన్నారు. ఏపీవో మల్లయ్య, కార్యదర్శి తరుణ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

సిర్పూర్(ట), మే 16: అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్న 25.5క్వింటాళ్ల బియ్యంను బుధవారం రాత్రి పట్టుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. తమకు అందిన సమాచారం మేరకు రాత్రి 3గంటల ప్రాంతంలో సిర్పూర్(టి) లోని రైస్‌మిల్ కాలనీ వద్ద మాటువేసి ఉండి టాటా207వాహనం(ఏపీ01వై 8900)ను తనిఖీ చేశామన్నారు. ఈ తనిఖీల్లో 25.5క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను లభించిందన్నారు. ఈ మేరకు బియ్యంను స్వాధీనపర్చుకుని వాహనాన్ని సీజ్‌చేసి కాగజ్‌నగర్‌కు చెందిన సయ్యద్ షహబాజ్, మండోరె పవన్ కళ్యాణ్‌పై 6ఎ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

డిగ్రీతోపాటు ఉద్యోగం కోసం ఇంటర్వ్యూలు


ఆసిఫాబాద్ రూరల్, మే 16: జిల్లాలో ఇంటర్మీడియట్ పూర్తైన నిరుపేద విద్యార్థుల కోసం ఉచితడిగ్రీ సీటు ఇవ్వడంతోపాటు ఎంఎస్ఎన్ లాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉద్యోగం కల్పించడానికి ఈనెల 19న మంచిర్యాల పట్టణంలోని వివేకావర్ధిని డిగ్రీకళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని నిర్వాహకులు సంతోష్‌కుమార్, నవీన్‌రెడ్డి, డీవీడీసీ డైరెక్టర్ చంద్రమోహన్‌గౌడ్, సెరీనా కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ శ్రీనివాస్ ఒకప్రకటనలో తెలిపారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్,సింగరేణి మాస్టర్ మోటివేటర్స్ బృందం, వివేకవర్ధిని విద్యా సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచితఉద్యోగమేళాను ఎంపీసీ, బైపీసీ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు



జనావాసాల మధ్య ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

పెంచికలపేట, మే 16: మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్‌ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. జనావాసాల మధ్య ట్రాన్స్‌పార్మర్లు ఉండడంతో ఎప్పుడు ఏం జరుగుతుం దోనని భయపడుతున్నారు. కనీసం రక్షణ కంచెను ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గుంట్లపేట గ్రామంలో దాసరి శ్రీనివాస్ అనే వ్యక్తి ఇంటిఆవరణలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని పలుమార్లు సంబంధిత శాఖాధికారులకు విన్న వించినా ఇప్పటివరకు దానిని తొలగించలేదు. ట్రాన్స్‌ఫార్మర్ ఆవరణలో పిచ్చిమొక్కలు పెరిగి ప్రమాదకరంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌లకు రక్షణ కంచెను ఏర్పాటు చేయాలని, ప్రమాదకంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



విద్యాసంవత్సరం ప్రారంభంలోగా పనులు పూర్తిచేయాలి
● పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్
7లో..

తాత్కాలికంగా సినిమా థియేటర్లు మూసివేత

బెల్లంపల్లి, మే 16: రాష్ట్ర వ్యాప్త నిర్ణయంలో భాగంగా జిల్లాలోని సినిమా థియేటర్లను శుక్రవారం నుంచి పది రోజుల పాటు మూసివేయనున్నారు. జిల్లాలో మొత్తం 9 థియేటర్లు ఉన్నాయి. కొన్ని రోజులుగా పెద్ద సినిమాలు విడుదల కావడం లేదు. చిన్న సినిమాలకు ప్రేక్షకుల నుంచి ఆదరణ లభించకపోవడంతో సినిమా థియేటర్ల యాజమాన్యాల తాత్కాలికంగా పది రోజులపాటు మూసివేయనున్నట్లు యజమానులు తెలిపారు. థియేటర్లకు తక్కువ సంఖ్యలో ప్రేక్షకులు వస్తుండడంతో నిర్వహణ, ఇతర ఖర్చులు ఇబ్బందిగా మారుతుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రేక్షకులు తక్కువగా వస్తుండడంతో నాలుగు రోజుల క్రితమే కొన్ని థియేటర్లను మూసివేశారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



రికార్డును అందజేస్తున్న జీనియస్ బుక్ ఆఫ్ రికార్డు కో ఆర్డినేటర్

మంచిర్యాల కలెక్టరేట్, మే 16: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని జీనియస్ బుక్ ఆఫ్ రికార్డు ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ నరేందర్‌గౌడ్, అభ్యాస పాఠశాల ప్రిన్సిపాల్ సాన సుధతిలు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అభ్యాస ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వెయ్యి పదాలను వెయ్యి సెకండ్లలో చెప్పే పరీక్షను నిర్వహించారు. ప్రిన్సిపాల్ సుధతి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు నైపుణ్య మెళకువలు ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు వెయ్యి పదాలను వెయ్యి సెకండ్లలో చెప్పి జీనియస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించడం ఆనందంగా ఉందన్నారు. 15 రోజులుగా ఈ వెయ్యి పదాల పోటీ పరీక్షలు నిర్వహించేందుకు రోజు శిక్షణ ఇచ్చామన్నారు. కరస్పాండెంట్ గిరిష్‌కుమార్, చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల డబ్బులు చెల్లించాలి



జిల్లా వైద్యాధికారి అనితకు వినతిపత్రం ఇస్తున్న ఆశాలు

నస్పూర్, మే 16: పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించిన ఆశాలకు రెమ్యూనేషన్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆశా వర్కర్ల యూనియన్ (సీఐటీయు) ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి అనితకు వినతి పత్రం అందించారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సమ్మక్క, సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్‌లు మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలలో విధులు నిర్వహించిన ఆశ వర్కర్లకు చెల్లించే రెమ్యూనేషన్ అధికారులు చెల్లించలేదన్నారు. కొందరికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆశాలు పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించారని, నెలలు గడిచినప్పటికి ఇవ్వలేదన్నారు. ఆశాలకు ఎన్నికల రెమ్యూనేషన్ చెల్లించే విధంగా చర్యలను చేపట్టాలని, త్వరగా ఇచ్చే విధంగా చూడాలని అధికారులను కోరారు. ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు అమల, పద్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలి

దండేపల్లి, మే 16: అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టే అభివృద్ధి పనులను సత్వరం పూర్తి చేయాలని మండల విద్యాధికారి కాసుల రవీందర్ సూచించారు. గురువారం శ్రీరాములపల్లె ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ ద్వారా చేపట్టే అభివృద్ధి పనులను కాంప్లెక్స్ హెచ్‌ఎంలతో కలిసి నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తాగునీరు, మరుగుదొడ్లు, కరెంట్ పనులతో మౌలిక వసతుల కల్పనపై చేపట్టే పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఏఈతో ఫోన్ ద్వారా నిర్మాణ పనులపై మాట్లాడారు. హెచ్‌ఎంలు చిన్ననర్సయ్య, సౌజన్య, సీఆర్‌పీ ఇప్ప సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ భరోసా సహాయం చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఫొటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు

తాండూర్, మే 16: మండలంలోని తంగళ్లపల్లి గ్రామానికి చెందిన పంబాల రమేష్ ఫొటోగ్రాఫర్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఫొటోగ్రాఫర్స్ యూనియన్ నుంచి రమేష్‌కు కుటుంబ భరోసా సహాయం చెక్కును గురువారం కుటుంబీకులకు అందజేశారు. ఫొటోగ్రాఫర్ రాష్ట్ర సంఘం రూ.1.55 లక్షలు, జిల్లా సంఘం రూ.10 వేలు, మండల యూనియన్ రూ.16 వేలు, మండల ఫొటోగ్రాఫర్స్‌సభ్యుడు సుధాకర్ రూ.10 వేలు, మొత్తం 1.91 లక్షల చెక్కును రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనకయ్య గౌడ్, జిల్లా అధ్యక్షుడు నల్ల సతీష్, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి శోభన్‌లు అందజేశారు. రవీందర్, తిరుపతి, మొగిలి సత్యనారాయణ, వెంకటస్వామి, అశోక్‌కుమార్, పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

బెల్లంపల్లి, మే 16 : రానున్న వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ తీగలపై ఉన్న చెట్లను తొలగించే పనుల నిమిత్తం జిల్లా వ్యాప్తంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. జిల్లాలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాల మరమ్మతు చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేశారు.

● ఈనెల 18న నస్పూర్‌లో ఉదయం 7 నుంచి 11 వరకు, కోటపల్లిలో 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, దండేప ల్లిలో ఉదయం 8 నుంచి 12 వరకు, జెండా వెంకటాపూర్‌లో ఉదయం 9 నుంచి 1 గంట వరకు, జన్నారంలో ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, సూరారంలో ఉదయం 7 నుంచి 11 వరకు విద్యుత్ అంతరా యం ఏర్పడనుంది.

● ఈ నెల 19న భీమిని, వేమనపల్లి, నెన్నెలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, చెన్నూరు, కుందారం, ఏసీసీ, రాంనగర్‌లలో ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, భీమారంలో 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిలిపివేయనున్నారు.

● ఈ నెల 20న బెల్లంపల్లిలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉండనుంది. ఈ నెల 21న అందుగులపేటలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అంతరాయం. ఈ నెల 22న వేమనపల్లి, తాండూర్‌లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఈ నెల 24న బెల్లంపల్లి, తాండూర్‌లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు, ఈ నెల 25న కొమ్మెరలో ఉదయం 7 నుంచి 11 గంటల వరకు, భీమారంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడనుంది. ప్రజలందరు సహకరించాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

ఇక స్థానిక సమరం..

● ఎన్నికలకు ప్రభుత్వం సన్నాహాలు
● త్వరలో నోటిఫికేషన్ విడుదల ● ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు



మంచిర్యాల, మే 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పార్లమెంట్ ఎలక్షన్లు ముగియడంతో స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమమైంది. జూన్ 4న ఎంపీ ఎన్నికల ఫలితాలు వెలువడగానే స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. పంచాయతీల పాలన ఫిబ్రవరిలో ముగియగా, జిల్లా పరిషత్, మండల పరిషత్‌ల పాలక వర్గాల పదవీకాలం జూలైలో ముగియనుంది.

జిల్లాలో 621 గ్రామాలు...

స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో జిల్లాలోని 311 గ్రామ పంచాయతీల పరిధిలోని 621 గ్రామాల్లో ఎన్నికల సందడి ప్రారంభమైంది. రాష్ట్రంలో 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గత పంచాయతీ ఎన్నికలు జరిగాయి. 2019లో మూడు విడతల్లో ఎన్నికలు జరుగగా, 2024 జనవరి 31తో గ్రామ పంచాయతీల పాలకవర్గం పదవీకాలం ముగిసింది. ఈ క్రమంలో ముందుగా పంచాయతీ ఎన్నిక లకు అధికారులకు ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాను సిద్ధం చేసే పనిలో యంత్రాంగం నిమగ్నమైంది.

రిజర్వేషన్లు యథాతథం...?

స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పుడున్న రిజర్వేషన్లే అమలు చేయాలనే ఉద్దేశ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. పంచాయతీ వార్డులు మొదలు కొని జడ్పీ చైర్మన్ స్థానం వరకు గత ఎన్నికల్లో అమలు చేసిన విధంగానే రిజర్వేషన్ అమలు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే విషయమై గ్రామాల్లో చర్చ జరుగుతోంది. ప్రభుత్వ నిర్ణయం మేరకు ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించిన అనంతరం సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్ట సవరణ చేయడం ద్వారా రిజర్వేషన్లను పదేళ్లకు మార్చింది. అయితే రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడడంతో ఆ చట్టాన్ని అమలు చేస్తుందా లేదా అనే సందేహం గ్రామాల్లో నెలకొంది. పాత చట్టం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసే పక్షంలో ఇంతకు ముందు బరిలో నిలిచి విజయం సాధించిన సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు మళ్లీ పోటీ చేయాలనే ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తోంది.

ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే ఆశావహులు ఇప్పటి నుంచే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గ్రామాలు, మండలాలు, జిల్లా పరిషత్‌కు పోటీ చేయాలంటే ఎమ్మెల్యేల మద్దతు తప్పనిసరి. ఆశావహులు ఎమ్మెల్యేల మద్దతు కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. గత అసెంబ్లీ ఎన్నికలతో పాటు మొన్నటి పార్లమెంట్ ఎలక్షన్‌లో ఎమ్మెల్యేల కనుసన్నల్లో పనిచేసిన ఆశావహులు వారి మెప్పు పొందేందుకు ఆరాటపడుతున్నారు. నిత్యం ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటూ టికెట్లు సాధించేందుకు ముమ్మర యత్నాలు చేస్తున్నారు.



రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలి

మంచిర్యాల, చెన్నూరులో బీఆర్ఎస్ నాయకుల నిరసనలు



మంచిర్యాల, చెన్నూరులో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఏసీసీ, మే 16: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలని మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన అనంతరం ధాన్యానికి క్వింటాకుకు రూ.500 బోనస్ చెల్లిస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి మాట మార్చి సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం రైతాంగాన్ని మోసం చేయడమేనన్నారు. రాష్ట్రంలోని 90 శాతం రైతులు దొడ్డు వడ్లను పండిస్తారని, ఈ విషయం తెలిసి కూడా ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇస్తామని ఎలా నిర్ణయిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఓట్లు డబ్బాలో పడ గానే కాంగ్రెస్‌కు రైతుల అవసరం తీరిందన్నారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని ఎన్నిక లకు ముందే చెప్పి ఉంటే కాంగ్రెస్‌ను రైతులు చిత్తుగా ఓడించేవారన్నారు. రైతుబంధు, రైతు భరోసా అమలు చేయక రైతులను అన్ని రకాలుగా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు రైతుల పక్షాన నిలబడి కొట్లాడాల న్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనడానికి నిర్లక్ష్యం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను గోస పెడుతుందన్నారు. నాయకులు రవీందర్ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు: రైతులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ నాయకులు చెన్నూరు పట్టణంలో ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ధాన్యానికి రూ. 500 బోనస్ చెల్లిస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని రైతులను మోసం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. బేషరతుగా అన్ని రకాల వడ్లకు బోనస్ రూ. 500 వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ధర్నా చేస్తున్న వారిని పక్కకు తొలగించారు. రాజారమేష్, వాలా శ్రీనివాసరావు, నవాజ్, దామోదర్‌రెడ్డి, కృష్ణ, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వికసించిన మే పుష్పం



బెల్లంపల్లి, మే 16: మే పుష్పం వికసించింది. గురువారం పట్టణంలోని బెల్లంపల్లి బస్తీలోని సీపీఐ నాయకుడు అబ్దుల్ హకీం ఇంట్లో మే పుష్పం వికసించి అందర్ని ఆకట్టుకుంటుంది. పుష్పాన్ని కాలనీ వాసులు ఆసక్తిగా చూశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తాండూర్, మే 16 : మండలంలోని ఐబీ, మాదారం 11కేవీ సబ్‌స్టేషన్‌లలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ ప్రభాకర్ గురువారం ఒక క్రటనలో తెలిపారు. ఐబీ, మాదారం, పోచంపల్లి, నీలయపల్లి, నర్సాపూర్, బెజ్జాల, రేపల్లెవాడ, బోయపల్లి బోర్డు గ్రామాల్లో విద్యుత్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీలపై వేధింపులు సరికాదు



మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్

మందమర్రిటౌన్, మే 16: ఆర్‌ఎంపీ, పీఎంపీల చికిత్స కేంద్రాలపై స్టేట్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు తనిఖీలు నిర్వహిస్తూ వేధింపులకు గురి చేయడం సరైంది కాదని తెలంగాణ అనుభవ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య, సంయుక్త కార్యదర్శి రవీందర్‌లు పేర్కొన్నారు. గురువారం ఆర్‌ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల మందమర్రిలో మెడికల్ కౌన్సిల్ సభ్యులు తనిఖీలు చేశారని, తాము నిబంధనలకు అనుగుణంగా వైద్యం అందిస్తున్నామన్నారు. ఐదు దశాబ్దాలుగా ప్రజలకు సేవలందిస్తున్నామని తెలిపారు. గతంలో దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తమకు శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్లు అందజేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా తమకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందించాలన్నారు.

ప్రజలకు అం దుబాటులో ఉంటూ ప్రజలకు వైద్యం అందించి వారిని రోగాల బారి నుంచి కాపాడుతున్నా మన్నారు. తాము గ్లూకోజ్‌లు పెట్టడం, ఇంజక్షన్‌లు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఇలా ఆకస్మిక తనిఖీలు చేయడంలో ప్రజల్లోకి తమపై తప్పుడు సంకేతాలు వెళ్తాయని పేర్కొన్నారు. త్వర లోనే సీఎంను కలిసి తమ బాధలను వివరిస్తామ న్నారు. పట్టణాధ్యక్షుడు కట్ల శ్రీనివాస్, శంకర్, తిరు మల్‌రెడ్డి, గోవర్ధన్, అశోక్, రమణచారి, పోశం, సత్య నారాయణ, అజీజ్, రమేష్ పాల్గొన్నారు.

ఏకరూప దుస్తులు సిద్ధం చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, మే 16: 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందిం చే ఏకరూప దుస్తులను సిద్ధం చేయాలని కలెక్టర్ బదా వత్ సంతోష్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని భవిత కేంద్రంలో ఉన్న ఏకరూప దుస్తుల క్లాత్ నిల్వలను డీఈవో యాదయ్య, డీఆర్‌డీవో కిషన్‌లతో కలిసి పరిశీలిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యా సంవ్సతరం ప్రారం భంలోగా ఏకరూప దుస్తులు పంపిణీ చేయడాన్ని లక్ష్యం గా నిర్ధేశించుకుని పూర్తి చేయాలన్నారు. ఏకరూప దుస్తుల క్లాత్‌ను మండల పాయింట్‌కు చేర్చి అక్కడి నుం చి కుట్టు కేంద్రాలకు తరలించి త్వరగా తయారు చేసే విధంగా పర్యవేక్షించాలన్నారు. మండల విద్యాధికారులు ప్రతి రోజు దుస్తుల తయారీపై పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఎంఈవో పోచయ్య, విద్యాశాఖ సమన్వయ కర్త చౌదరి సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో మోస్తరు వర్షం

మంచిర్యాల, మే 16: జిల్లాలో గురువారం సాయంత్రం గాలి దుమారంతో మోస్తరు వర్షం కురిసింది. మధ్యాహ్నం నుంచే వాతావరణం మబ్బులు పట్టగా, ఉరుములతో కూడిన గాలి దుమారం కారణంగా పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. జిల్లాలో కాసిపేటలో 41.8 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. అత్యల్పంగా తాండూర్‌లో 38.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ప్రారంభమైన వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



వేంకటేశ్వర స్వామికి పూజలు చేస్తున్న వేద పండితులు, వేంకటేశ్వర స్వామి విగ్రహం

మందమర్రిటౌన్, మే 16: పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమ య్యాయి. నాలుగు రోజులు జరిగే ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు పుణ్యహావాచనం, అంకురార్పణ, సర్వారిష్ట శాంతి కోసం పూజలు, సుదర్శన చండీ యాగాలు నిర్వహించారు. కల్యాణం సందర్భంగా విగ్రహాలను అందంగా అలంకరించారు. జీఎం మనోహర్ దంపతులు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వేద పం డితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు అనంతచార్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 19న ఉదయం 9 గంటలకు స్వామివారి కల్యాణం జరుగుతుందని, భక్తులు హాజరు కావాలని కోరారు.

డెంగ్యూ నివారణకు చర్యలు



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్

హాజీపూర్, మే 16: జిల్లాలో డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, డెంగ్యూ నివారణ మా బాధ్యత-సురక్షితమైన రేపటి కోసం అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం వేంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డీఎంహెచ్‌వో అనిత, జిల్లా సర్వేయ లెన్స్ అధికారి ఫయాజ్‌తో కలిసి హాజరయ్యారు. జెండా ఊపి అవగాహన ర్యాలీ ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో కీటక జనిత వ్యాధులు, దోమల వ్యాప్తి నియంత్రించేందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా నివాస ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాల న్నారు. మురుగు కాలువల్లో నీరు నిల్వ ఉంటే ఆయిల్ బాల్స్ చల్లాలని సూచించారు. మంగళ, శుక్రవారాలు డ్రైడే పాటించి దోమలను లార్వా దశలోనే నిర్మూలించేలా ప్రజలు సహకరించాల న్నారు. ఆరోగ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి వ్యాధి లక్షణాలను పరిశీలించి, వ్యాధి ఉన్నట్లయితే సమీప ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యాధికారులు లహరి, ప్రశాంతి, నాందేవ్, సత్యనారాయణ, రవీందర్, హెచ్‌ఈ అల్లాడి శ్రీనివాస్, బుక్కా వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: పొన్నారంలో డెంగ్యూ వ్యాధిపై వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఇండ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు రావని పేర్కొన్నారు. ఏఎన్ఎం గ్లోరీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.